క్లుప్తంగా...

ఓల్డేజ్ హోమ్ సందర్శన



అత్తాపూర్: అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా శివరాంపల్లిలోని ఓల్డేజ్ హోమ్‌ను సంబంధిత అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆదివారం వారి యోగక్షేమాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, బీడీకే, ఎంఎల్‌హెచ్‌పీల మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం



శంషాబాద్: అంబులెన్స్‌లోనే ఓ గర్భిణీ ప్రసవించింది. శనివారం అర్ధరాత్రి పట్టణంలోని కాలె పావని (21) పురుటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా.. నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బందే ప్రసవం చేశారు. తల్లిబిడ్డలను నగరంలోని పెట్లాబుర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో చేర్చారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

శంషాబాద్: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ చికిత్స పొందుతూ.. మృతిచెందిన ఘటన ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హుడాకాలనీలో నివాసం ఉండే కుమ్మరి జయమ్మ (43) ఇంట్లో సీలింగ్‌కు ఉరేసుకోగా.. గమనించిన కుటుంబసభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి



శంషాబాద్: పట్టణంలోని వైన్స్ దుకాణంలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. శంషాబాద్ విమానాశ్రయంలో ఉద్యోగం చేస్తున్న మధురానగర్ నివాసి కాకర్ల విశ్వేశ్వర్‌రావు (43) ఆదివారం మధ్యాహ్నం శంషాబాద్ వైన్స్‌లో మద్యం కొనుగోలు చేసి వెనకాల ఉన్న సిట్టింగ్ ఏరియాలోకి వెళ్లాడు. మద్యం తాగుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. కటుంబసభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటనా స్థలానికి వచ్చేసరికే మృతిచెందాడు. మృతుడి తండ్రి మాధవరావు తన కుమారుడి మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టాలని ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



గచ్చిబౌలి: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గచ్చిబౌలి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండాపూర్‌లోని శ్రీరామ్‌నగర్ కాలనీలోని కేఎస్ బేకరి సమీపంలో వ్యక్తి మృతదేహం (40) పడి ఉన్నట్లు డయల్ 100కు ఫోన్ రావడంతో మొబైల్ స్టాఫ్ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. 108 వాహనానికి ఫోన్ చేయగా వారు వచ్చి చూసి అతను చనిపోయాడని నిర్ధారించారు.మృతుడు టీ షర్టు, నల్ల రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు.అతడి వివరాలు తెలియలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్



జియాగూడ: కేశవస్వామినగర్‌లో మ్యాన్‌హోల్ పక్కన పెద్ద గొయ్యి ఏర్పడింది. దీంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మ్యాన్‌హోల్ వద్ద ఏర్పడిన గొయ్యి లోతుగా ఉండడంతో ఏమాత్రం అదుపు తప్పినా పడే అవకాశం లేకపోలేదు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మ్యాన్‌హోల్ వద్ద క్రమేణ గొయ్యి పెరిగింది. శనివారం బీజేపీ గోల్కొండ జిల్లా డైరీ సెల్ కన్వీనర్ శివకుమార్‌యాదవ్ సందర్శించి వెంటనే చర్యలు తీసుకోవాలని జియాగూడ తాగునీటి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గతంలో నాలా ఉన్న కారణంగానే ఏర్పడి ఉండవచ్చని స్థానికులు తెలియజేస్తున్నారు. ప్రమాదపుటంచున ఉండడంతో వెంటనే చర్యలు తీసుకోవాలని బస్తీవాసులు కోరుతున్నారు.

‘స్వచ్ఛతా హీ సేవ’లో

ప్రజల భాగస్వామ్యం

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో ‘స్వచ్ఛతా హీ సేవ’ కార్యక్రమాన్ని ప్రజలు పెద్ద ఎత్తున చేపట్టారు. ఆదివారం వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో పరిసరాలను శుభ్రం చేశారు. ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనగా.. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి బస్తీల్లో కలెక్టర్ హరీష్ పర్యటించి, ఇలాంటి కార్యక్రమాలను విస్తృతం చేస్తూ.. ప్రజలను భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు.

– రాజేంద్రనగర్ జోన్ బృందం



పరిసరాలను శుభ్రం చేస్తున్న మున్సిపల్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్



స్వచ్ఛతలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తదితరులు



డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం



రషీద్‌గూడలో చెత్త బుట్టల పంపిణీ ..



పరిసరాలను శుభ్రం చేస్తున్న నాయకులు



గౌలిదొడ్డిలో చైర్‌పర్సన్ రేఖాయాదగిరి



మార్కండేయనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



రోడ్లను శుభ్రం చేస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థినులు



కోకాపేట్‌లో కమిషనర్, కౌన్సిలర్లు



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌ఐఆర్‌డీపీఆర్ సిబ్బంది

ఫైనల్లో నంద్యాల నర్సింహారెడ్డి జోడీ

గచ్చిబౌలి: నంద్యాల నర్సింహారెడ్డి, నీలకాంత్ జోడీ మెన్స్ డబుల్స్ ఫైనల్లోకి ప్రవేశించింది. మెన్స్ 50 ప్లస్ డబుల్స్ సెమీఫైనల్లో సుధీర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి జోడీపై నంద్యాల జోడీ 8–6 స్కోరుతో విజయం సాధించారు. 50 ప్లస్ మెన్స్ సింగిల్స్‌లో టాప్‌సీడ్ నీలకాంత్‌పై 8–4 తో మంచి విజయాన్ని సాధించిన లగడపాటి శ్రీధర్ సెమిఫైనల్లో చోటు సాధించాడు. మరో క్వార్టర్స్‌లో సుధాకర్‌రెడ్డిపై 8–2తో ఎంవిఎల్ఎన్ రాజు ఏకపక్ష విజయం సాధించాడు. మెన్స్ 40 ప్లస్ డబుల్స్ క్వార్టర్స్‌లో కిరణ్, అఫ్రోజ్ జోడీ 8–5తో యోగేష్ నాగేష్‌లపై విజయం సాధించారు. సంజయ్, వహీద్ జోడీ రాంబాబు, కిరణ్‌లపై 8–7 తో విజయం సాధించారు. 40 ప్లస్ సింగిల్స్ సెమీస్‌లో మురళీధర్‌పై 9–6తో నెగ్గిన విజేంద్ర గిరి ఫైనల్లోకి ప్రవేశించారు. 30 ప్లస్ డబుల్స్‌లో వివేక్‌లపై గెలుపొందగా నిఖిల్, శ్రీరామ్ జోడీ 9–7తో గురునాథ్ మంజునాథ్‌లపై చేయి సాధించారు. 30 ప్లస్ సింగిల్స్‌లో విజయ్‌ఆనంద్ 8–3తో చక్రధర్‌పై ఈశ్వర్ 8–2తో గురునాథ్‌పై కన్ననొట్టు 8–0తో భరణిలపై గెలుపొంది సెమీస్‌లో అడుగుపెట్టారు.

సంగీత కళలపట్ల మక్కువ పెంచాలి



గన్‌ఫౌండ్రీ: నేటి యువతరానికి చిన్ననాటి నుంచే శాస్త్రీయ సంగీత కళల పట్ల మక్కువ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు. ఆదివారం కింగ్ కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో సమృద్ధి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ 7వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నృత్య సంధ్య పేరిట పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ..కూచిపూడి కళారూపాన్ని వ్యాప్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్న నృత్య గురువును అభినందించారు. ఎస్ఎల్ఓ హైదరాబాద్ చైర్‌పర్సన్ రితూష్య, అంకుర ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ ప్రతిభ నారాయణ్, సంస్థ నృత్య గురువు సంగీత చంద్రోఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముఖ్యనేతల సమావేశం

మణికొండ: రాజేంద్రనగర్ నియోజకవర్గంపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త పూర్తిస్థాయిలో పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుడు జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ అన్నారు. ఆదివారం నార్సింగి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు కె.అశోక్‌యాదవ్ అధ్యక్షతన ఏఎఫ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, ఇటీవల పార్టీ హైకమాండ్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు చేర్చాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రతి ఇంటికి పథకాన్ని తీసుకుని వెళ్లడంతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక పథకాలను వారికి వివరించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు ప్రతి నెల రూ.2500లు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తుందన్నారు. రైతులకు ప్రతి ఏటా రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, ఇళ్లులేని వారికి ఇందిరమ్మ ఇంటి స్థలంతో పాటు రూ. 5లక్షలు ఇస్తుందన్నారు. విద్యార్థులకు రూ. 5లక్షల భరోసా, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్, వృద్ధులకు రూ.4వేల పెన్షన్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ బీమాలు ఇస్తామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జ్ఞానేశ్వర్

◆ సోమవారం మంచిరేవుల గ్రామం ఇందిరాగాంధీ కాలనీ నుంచి ‘హాథ్‌సే హాథ్ జోడో యాత్ర’ ప్రారంభమవుతుందని, పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. పార్టీ నాయకులు పాపిరెడ్డి, కిరణ్, గండయ్య, యాదగిరి, కిరణ్‌కుమార్, వినోద్‌కుమార్, పెద్దపులి లక్ష్మణ్, కౌన్సిలర్లు విజయ్‌బాబు, దుర్గేష్‌యాదవ్, నరేష్‌లతో పాటు పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధానికి బహిరంగలేఖ

రాయదుర్గం: తెలంగాణ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ పక్షాన విద్యార్థి సమస్యలపై అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, కార్యదర్శి అరుణ్‌కేతన్ బహిరంగలేఖ రాశారు.ఈ మేరకు హెచ్‌సీయూ వద్ద ఆదివారం మాట్లాడుతూ సీయూఈటీ ప్రభావం వల్ల తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని ,వివిధ కోర్సులలో 25 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో హెచ్‌సీయూ శాటిలైట్ క్యాంపస్ ఏర్పాటు చేయాల, ప్రధానమంత్రి రీసెర్చ్ ఫెలోషిప్, రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

శంషాబాద్ రూరల్: మండలంలోని చిన్నగోల్కొండ జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. స్థానికంగా ఉన్న ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం 1997–98 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం జరిగింది. పాఠశాల నాటి జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు.



భర్త వేధింపులు తాళలేక ఆత్మహత్య

రాజేంద్రనగర్: భర్త వేధింపులు తాళలేక ఓ గృహిణి తల్లిగారింటికి వచ్చి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేంద్రనగర్ హనుమాన్‌నగర్‌కు చెందిన ప్రమీల (30) మొయినాబాద్‌కు చెందిన నందు దంపతులు. కాగా వీరికి ఇద్దరు సంతానం. భర్త తరుచూ భార్యను వేధిస్తుండటంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది. వారు కౌన్సిలింగ్ నిర్వహించి పంపించారు. కొన్ని రోజులు బాగానే ఉండి తిరిగి బెదిరింపులకు పాల్పడుతున్నాడు. దీంతో గురువారం ఆమె హనుమాన్‌నగర్‌లోని తండ్రి ఇంటికి వచ్చింది. శనివారం హనుమాన్‌నగర్ ప్రాంతంలోని నిర్మానుష్య ప్రదేశంలో చెట్టుకు ఉరేసుకుని మహిళ కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి మృతురాలు ప్రమీలగా గుర్తించారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

సుల్తాన్‌బజార్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969 ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు చక్రహరి రామరాజు ఆరోపించారు. తమ డిమాండ్ల సాధన కోసం ఈనెల 3న ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద 1969 ఉద్యమకారులతో మహాధర్నా చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆదివారం ఎస్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాలన్నింటిలో తెలంగాణ ఉద్యమమే కీలకమన్నారు. రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిదిన్నర ఏళ్లు గడుస్తున్నప్పటికీ నాటి ఉద్యమకారులను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం ఉపాధ్యక్షుడు వనం చంద్రమౌళి, కె.మోహన్‌రావు, రచ్చ సుభద్రారెడ్డి, ఎ.వెంకటయ్య, కె.బాలయ్య, అరుణ పాల్గొన్నారు.

పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులతో ఇన్‌స్పెక్టర్ సమావేశం

గోల్కొండ: మిలాద్–ఉన్–నబీ ర్యాలీలు ప్రశాంతంగా ముగియడం సంతోషకరమని గోల్కొండ ఇన్‌స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన గోల్కొండ పోలీస్‌స్టేషన్‌లో పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడారు. మిలాద్–ఉన్–నబీ శాంతి ర్యాలీలు ఎంతో ఉత్సాహంగా జరిగాయన్నారు. ర్యాలీలో పాల్గొన్న వారు ఎంతో సమన్వయంతో క్రమ శిక్షణతో ర్యాలీ ముగించేలా కృషి చేశారని ఆయన అన్నారు. ఆబీద్, మిర్జా అహ్మద్ బేగ్, పరమానందం తదితరులున్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

యాకుత్‌పురా: మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం యాకుత్‌పురా ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, ఎమ్మెల్సీలు మీర్జా రియాజుల్ హసన్ అఫందీ, మీర్జా రహ్మత్ బేగ్‌లతో కలిసి తలాబ్ చంచలం , పత్తర్‌గట్టీ డివిజన్లలో రూ.6.3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తలాబ్ చంచలం డివిజన్‌లోని షాజహాన్ ఫంక్షన్ హాల్, అమన్‌నగర్ బి, చాచా గ్యారేజీ, భవానీనగర్, తలాబ్‌కట్ట, నషెమన్ నగర్ ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

బీజేపీ బహిరంగ సభకు తరలిన నేతలు



కార్పొరేటర్ సంగీతాగౌరీశంకర్ ఆధ్వర్యంలో..



నార్సింగి నుంచి..



అంబేడ్కర్ చౌరస్తా నుంచి సభకు తరలివెళ్తున్న బీజేపీ నేతలు

అత్తాపూర్: డివిజన్ నుంచి కార్పొరేటర్ సంగీతాగౌరీశంకర్ ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆమె వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించి బహిరంగ సభకు తరలివెళ్లారు.

మణికొండ: మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల నుంచి పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివెళ్లారు. మున్సిపాలిటీల పార్టీ అధ్యక్షులు సి.బీరప్ప, సీహెచ్. బిక్షపతియాదవ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్‌కుమార్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు, మణికొండ మున్సిపల్ వైస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తదితరులు వెళ్లారు.

రాజేంద్రనగర్: మహబూబ్‌నగర్‌లో జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు రాజేంద్రనగర్ సర్కిల్ నుంచి బీజేపీ నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. రాజేంద్రనగర్, శివరాంపల్లి, ఉప్పర్‌పల్లి, బుద్వేల్ తదితర ప్రాంతాల నుంచి ఉదయం బస్సుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు వందలాదిగా సభకు తరలివెళ్లారు. రాజేంద్రనగర్ జిల్లా కార్యదర్శి వై.శ్రీధర్, రాష్ట్ర యువ మోర్చా నాయకులు బొక్క బాల్‌రెడ్డిలు జెండా ఊపి వాహన శ్రేణులను ప్రారంభించారు.

విద్యుత్ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతులు కల్పించాలి



నానల్‌నగర్‌లోని విద్యుత్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమావేశం

గోల్కొండ: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని విద్యుత్ శాఖ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకుడు మేడి రమేష్ కోరారు. ఆదివారం నానల్‌నగర్ చౌరస్తాలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థలో వివిధ క్యాడర్‌లలో సుదీర్ఘ కాలంగా ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. అయితే కోర్టుల కేసుల పేరుతో యాజమాన్యం పదోన్నతుల ప్రక్రియను చేపట్టడం లేదని ఆయన అన్నారు. మెరిట్‌తో పాటు 85వ రాజ్యాంగ సవరణ ద్వారా పక్కన పెటిన క్యాచ్ అఫ్ రూల్‌ను అమలు చేయకుండా న్యాయబద్ధమైన కాన్సీ క్వెనిషత్ సీనియరిటీని పరిగణనించాలని ఆయన అన్నారు. యాజమాన్యం న్యాయబద్ధమైన తమ డిమాండ్లను ఆమోదించకపోతే ఈనెల 4 నుంచి నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



రాజేంద్రనగర్ జోన్ పరిధిలో మిలాద్ ఉన్ నబీ పండుగ వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం సందర్భంగా ముస్లింలు నిర్వహించుకునే ఈ పండగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేవారు. పలుచోట్ల బైక్ ర్యాలీలు, సమావేశాలు చేపట్టి పండుగ ప్రాముఖ్యతను మతపెద్దలు ప్రజలకు వివరించారు. – రాజేంద్రనగర్ జోన్ బృందం





ర్యాలీలో పాల్గొన్న యువకులు





శుభాకాంక్షలు చెబుతున్న వెంకటేష్‌గౌడ్ తదితరులు